క్లుప్తంగా

ఈవీఎంలపై అవగాహన



కూలీలకు ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న వైఎస్సార్సీపీ నాయకుడు వెంకటరెడ్డి

పులివెందుల రూరల్ : ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో భాగంగా ఈవీఎంలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె గ్రామంలో వైఎస్సార్సీపీ నాయకుడు డిష్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పొలాల్లో కూలిపనులు చేస్తున్న మహిళలకు ఈవీఎంలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన 13న జరిగే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఈవీఎంలో ఓటు ఏ విధంగా వేయాలో వివరించారు. ఈవీఎంలో ఉన్న మొదటి బటన్ నొక్కి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కూలీలందరు కూడా మేమంతా జగన్ వెంటే ఉంటామని ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తామని తెలిపారు.

పాలిసెట్‌లో విద్యార్థుల ప్రతిభ



నేత్రారెడ్డికి మెమెంటో అందజేస్తున్న దృశ్యం

పులివెందుల టౌన్ : స్నేహిత అమృతహస్తం సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సాకారంతో గత నెల 27న ప్రభుత్వం నిర్వహించిన పాలిసెట్ ప్రవేశ పరీక్షలకు ఉచిత కోచింగ్ నుంచి 200 మంది హాజరయ్యారు. వీరిలో అన్నారెడ్డి నేత్రారెడ్డి 108 మార్కులతో 528వ ర్యాంకు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. 35 మంది విద్యార్థులు 20వేలలోపు ర్యాంకులు సాధించారు. 190మంది విద్యార్థులు పాలిసెట్ కౌన్సెలింగ్‌కు అర్హత సాధించారు. పాఠశాల హెచ్ఎం సుధాకర్‌రెడ్డి, ఉచితవిద్య ఉపాధ్యాయ బృందం కృష్ణారెడ్డి, నరేంద్ర గుప్తా, శేషమహేశ్వరమ్మ, శ్రీదేవి, శ్యాంకుమార్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, రామాంజనేయులు, శివగంగాధరరెడ్డి, స్నేహితఅమృతహస్తం సేవా సమితి అధ్యక్షులు రాజుల చేతుల మీదుగా మెమెంటోను అందజేసి విద్యార్థిని నేత్రారెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, నేత్ర సేకరణ టెక్నీషియన్ హరీష్, పాల్గొన్నారు.

సరోజమ్మ నేత్రదానంతో ఇద్దరికి చూపు



రాజుకు కార్నియాలను అందజేస్తున్న కుటుంబ సభ్యులు



సరోజమ్మ (ఫైల్)

పులివెందుల టౌన్ : పట్టణంలోని పార్నపల్లె రోడ్డు సిండికేట్ బ్యాంకు ఎదురుగా ఉన్న తలుపుల సరోజమ్మ (85) గురువారం మరణించారు. ఆమె కుమారుడు రవిచంద్రబాబు, కుమార్తెలు రమాదేవి, ప్రభావతి, కోడళ్లు ఉమాజ్యోతి, వాసవి, అల్లుళ్ల ప్రకాష్‌లు నేత్రదానికి అంగీకరించారు. ఈమేరకు స్నేహిత అమృతహస్తం సేవాసమితి నేత్రసేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకి సమాచారం ఇవ్వగా టెక్నీషియన్ హరీష్‌తో కలిసి మృతురాలి స్వగృహానికి వెళ్లి పార్థివదేహం నుండి కార్నియాలను సేకరించారు. హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపించారు. నేత్రదానానికి అంగీకారం తెలిపిన వారు 9966509364, 7093204537 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు. నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు సేవాసమితి బృందం అభినందనలు తెలిపారు.

ప్రగతి పరుగులు

- వేంపల్లిలో రూ.210కోట్లతో రోడ్ల విస్తరణ, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు
- తొలిదశగా రూ.120కోట్లతో పనులు ప్రారంభం



అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి (ఫైల్)



రోడ్ల విస్తరణలో భాగంగా పులివెందుల రోడ్లో సిమెంట్ రోడ్డు వేసిన దృశ్యం

వేంపల్లె : వేంపల్లె పంచాయతీ ప్రగతి పథంలో దూసుకెళుతోంది. రోడ్ల విస్తరణ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.210కోట్లు మంజూరు చేసింది. ఈ భారీ ప్రాజెక్టుకు సంబంధించి రూ.120కోట్లతో మొదటి దశలో పనులు ప్రారంభించడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. మొదటి దశలో కడప, పులివెందుల రోడ్‌లలో పనులు మొదలు పెట్టేలా టెండర్లు కూడా పిలిచారు. దీంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్యతో పాటు అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థకు మోక్షం కలగనుంది. వేంపల్లె పంచాయతీలో మొత్తం రోడ్డు విస్తరణతో పాటు సిమెంటు రోడ్లు, లైటింగ్ సుందరీకరణకు రూ.118కోట్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించడానికి రూ.92కోట్లతో అంచనాలు రూపొందించిన ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం 2022 నవంబర్‌లో ఆమోదం తెలిపింది. అంతేకాకుండా మొదటి దశలో పనులు చేపట్టడానికి రూ.120కోట్లు మంజూరు చేసింది. దీంతో పంచాయితీలోని కడప, పులివెందుల రోడ్, చైతన్య స్కూల్ ఏరియా, ఉషాకిరణ్ స్కూల్ ఏరియా, శ్లోక స్కూల్ ఏరియా, పిరమిడ్ నగర్, రాజీవ్ కాలనీ, పుల్లయ్యతోట, సాయినగర్, రెడ్డినగర్, తదితర ప్రాంతాల్లో పనులు కోసం సర్వే చేసి 50శాతం పనులు పూర్తి చేశారు.

పట్టించుకోని టీడీపీ ప్రభుత్వం

వేంపల్లె పంచాయతీలో ట్రాఫిక్ సమస్యతో పాటు డ్రైనేజీ వ్యవస్థ క్షీణ దశకు చేరుకుంది. టీడీపీ హయాంలో ప్రణాళికబద్ధంగా డ్రైనేజీ నిర్మించకపోవడం, పనుల్లో నాణ్యత లోపాలు పరిస్థితిని మరింత దిగజార్చాయి. దీంతో పంచాయతీల్లో ట్రాఫిక్ సమస్య అండర్ డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళనకు భారీ ప్రాజెక్టు మంజూరు అవుతుందని గత టీడీపీ పాలకులు ఎన్నో ఏళ్ల నుంచి హామీలు గుప్పిస్తూ వచ్చారు. సర్వే కూడా చేయించి కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేయించారు. కానీ ప్రత్యేక ప్రాజెక్టు సంగతి అటుంచి ప్రస్తుతం ఉన్న డ్రైనేజీలు సవ్యంగా లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

■ వేంపల్లె పంచాయతీలో 68వేల జనాభా ఉంది. ఐదు మండలాలకు కూడలిగా వేంపల్లె ఉంది. ఈ మండలాల ప్రజలు ఏది కావాలన్నా వేంపల్లెకు రావడానికి చాలా ఇబ్బందులు పడేవారు. గత టీడీపీ హయాంలో రాజకీయ ఒత్తిళ్లతో రోడ్ల విస్తరణ చేయకుండా అలాగే ఉంచారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చాక ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో పెట్టుకుని స్థానిక నాయకులు జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డిలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే రోడ్లు విస్తరణ చేయడంతో పాటు అండర్ డ్రైనేజీ వ్యవస్థకు నిధులు మంజూరు చేశారు. 50 శాతం పనులు పూర్తయ్యాయి. వచ్చే ఏడాదికల్లా పనులు పూర్తయి వేంపల్లెను సుందరంగా తీర్చిదిద్దనున్నారు.

డ్రైనేజీ సమస్యకు చెక్

పట్టణంలో కడప రోడ్డు, పులివెందుల రోడ్డు, గండిరోడ్డు, భరత్‌నగర్, క్రిస్టియన్ కాలనీ, ఉషాకిరణ్ ఏరియా, గాండ్లవీధి, తదితర ప్రధాన డ్రైనేజీలు ఉన్నాయి. అంతేకాకుండా పలు వీధుల్లో ఉన్న ఉప డ్రైనేజీలన్ని ఈ ప్రధాన డ్రైనేజీల్లో కలుస్తాయి. డ్రైనేజీలు అధ్వానంగా ఉండడంతో వర్షం వస్తే ఆ ప్రాంతాల్లో వర్షం నీరు నిలుస్తోంది. అలాగే కాపువీధి, మెయిన్ బజార్, ఆర్ఎంఎస్ వీధి, క్రిస్టియన్ కాలనీ, తదితర ప్రాంతాల్లో మైనర్ డ్రైనేజ్ శిధిలమయ్యాయి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టుతో మొత్తం డ్రైనేజీ వ్యవస్థ సమస్యకు చెక్ పడనుంది.

దరఖాస్తుల ఆహ్వానం

తొండూరు : తొండూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్లు ఈ నెల 9వ తేదీ నుంచి ప్రారంభమయ్యాయి.అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ వెంకటరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, సివిల్, డీజిల్ మెకానిక్ కోర్సులు ఉన్నాయన్నారు. 10వ తరగతి పాస్, ఇంటర్, డిగ్రీ కోర్సులు పూర్తి చేసుకున్న వారు అర్హులన్నారు. జూన్ 10వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించండి

పులివెందుల రూరల్ : విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలని ఏపీఎస్పీడీసీఎల్ డీఈఈ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ పులివెందుల డివిజన్ పరిధిలోని 7 మండలాల్లో వినియోగదారులు విద్యుత్ ఛార్జీలను ఈ నెల 11వ తేదీ లోపు పూర్తి స్థాయిలో చెల్లించాలన్నారు. లేకపోతే అదనంగా రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. పులివెందుల పట్టణ ప్రజల సౌకర్యార్థం అంబకపల్లె రోడ్డులో ఉన్న డివిజన్ కార్యాలయ ఆవరణలో, గాంధీ సర్కిల్ వద్ద అన్నా క్యాంటీన్‌లో కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



పెద్దకుడాల: మహిళలకు అభివాదం చేస్తున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి



వరికుంటపల్లెలో ప్రచారం చేస్తున్న వైఎస్ రాహుల్‌రెడ్డి, రోహన్ నాగిరెడ్డి, నితిన్‌రెడ్డి



పెద్దకుడాల: ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్ మధురెడ్డి

లింగాల : లింగాల మండలం పెద్దకుడాల గ్రామంలో గురువారం సాయంత్రం మండల వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి, తొండూరు మండల ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డిలు, మండల కన్వీనర్ పీవీ సుబ్బారెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంట వృద్ధులను, వికలాంగులను ఆప్యాయంగా పలకరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్సీపీ నాయకులు మల్లికార్జునరెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, చిన్నకుడాల సింగిల్‌విండో అధ్యక్షులు శ్రీనివాసులరెడ్డి, గ్రామ నాయకులు శ్రీనివాసులురెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, మండలంలోని అన్ని గ్రామాల వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీని గెలిపించండి

సింహాద్రిపురం : మండల వైఎస్సార్సీపీ ఎన్నికల పరిశీలకులు గండ్లూరి వీరశివారెడ్డి, మండల అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డిల ఆధ్వర్యంలో మండలంలోని వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు వారి వారి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు మార్కెట్‌యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, నైజాం సుబ్బారెడ్డి, నాగిరెడ్డి, సర్పంచ్ రామ్మోహన్, నరసింహారెడ్డి, బషీర్, గౌస్‌పీర్, మధుసూదన్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, హజీవల్లి, సురేష్, సయ్యద్, సుభాష్‌చంద్రబోస్‌రెడ్డి, బిలాల్, బహదూర్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న,అవినాష్‌రెడ్డిలను ఆశీర్వదించండి

చక్రాయపేట : వైఎస్ జగనన్న, ఎంపి అవినాష్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి తనయుడు రాహుల్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం సాయంత్రం సతీష్‌రెడ్డి తనయుడు రోహన్ నాగిరెడ్డి వైఎస్ కొండారెడ్డి అల్లుడు నితిన్‌రెడ్డిలతో కలిసి సురభి గ్రామం వరికుంట పల్లెలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్నను, అవినాష్‌రెడ్డిలను గెలిపిస్తే మనకు మరిన్ని పథకాలు అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మాదవీబాలకృష్ణ, మండల యూత్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి,నేతలు చంద్ర,నారాయణరెడ్డి,తులసి, గంగిరెడ్డి, జగదీశ్వరరెడ్డి,శామీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం ధ్యేయం

వేంపల్లె : అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డి, సర్పంచ్ ఆర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం వేంపల్లెలో పాతపేట, గరుగువీధి, మదీనాపురం, పకీరుపల్లె, శ్రీరాంనగర్ ప్రాంతాల్లో మేమంతా సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైఎస్సార్సీపీ ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగుతోందన్నారు. మళ్లీ జగన్ ప్రభుత్వం వస్తే సంక్షేమ పథకాలన్నీ అమలవుతాయన్నారు. కావున పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కటిక చంద్రశేఖర్, మణి గోపాల్‌రెడ్డి, రహమతుల్లాఖాన్, బాబాషరీఫ్, రాజ్ కుమార్, కొండయ్య, బ్రహ్మయ్య, వార్డు మెంబర్లు, బూత్ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.



సింహాద్రిపురం: ఓటుపై అవగాహన కల్పిస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు



మేమంతా సిద్ధం మేనిఫెస్టో గురించి వివరిస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు

ఓటుహక్కు వినియోగంపై అవగాహన



మాట్లాడుతున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి



ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన నాయకులు, మహిళలు

లింగాల : ఈ నెల 13వ తేదీన నిర్వహించే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోల్ మేనేజ్మెంట్‌పై గురువారం లింగాల మండల కేంద్రంలో మండల ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి నాయకులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈవీఎం నమూనాలను ప్రతి ఓటరుకు చూపించి..ఓటు ఏ విధంగా వేయాలన్న విషయంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రతి ఓటరును పోలింగ్ కేంద్రానికి ఎలా తీసుకురావాలి.. వారితో ఎలా ఓటు వేయించాలని అన్న విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్సీపీ నాయకులు మల్లికార్జునరెడ్డి, సచివాలయ కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, వైఎస్సార్సీపీ కడప పార్లమెంటరీ కన్వీనర్లు సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, వివిధ గ్రామాల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలో చేరిక

పులివెందుల రూరల్ : పులివెందుల మండల పరిధిలోని నల్లగొండువారిపల్లె గ్రామంలో సుమారు 15 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలోకి చేరాయి. గ్రామానికి చెందిన నాగేంద్రారెడ్డి, కుమార్ నాయుడు, మదన్‌మోహన్‌రెడ్డి, సూర్యనారాయణ, హరిబాబు, రవికుమార్, పురుషోత్తంరెడ్డి, రాజు, డీఎం రెడ్డి, రామచంద్రారెడ్డి, నాగార్జునరెడ్డిలతో పాటు మొత్తం 15 కుటుంబాల వారు వైఎస్సార్సీపీ తీర్థం పుచుకున్నారు. మాజీ ఎమ్మెల్సీ సతీష్‌కుమార్‌రెడ్డి, మండల వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి చవ్వా దుష్యంత్‌రెడ్డిలు వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు బలరామిరెడ్డి, అజ్జుగుట్ట భాస్కర్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఈశ్వరయ్య, డిష్ వెంకటరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ రామమల్లేశ్వర్‌రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో సతీష్‌రెడ్డి, చవ్వా దుష్యంత్‌రెడ్డి



పులివెందులలోని గరండాల్ రివర్ ఫ్రూ



గరండాల్ రివర్ ఫ్రంట్ వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు తిలకిస్తున్న ప్రజలు

అభివృద్ధి పరవళ్లు

- పులివెందులలో రూ.16.18కోట్లతో సిటీ ఫారెస్ట్
- రూ.39కోట్లతో గరండాల్ రివర్ ఫేజ్–1 పనులు



వైఎస్సార్ లేక్ ఫ్రంట్

పులివెందుల టౌన్ : పులివెందుల అభివృద్ధి పథంలో దూసుకెళుతోంది. ఎటు వెళ్లాలన్నా చాలా తేలికగా వెళ్లడానికి అనువుగా డబుల్‌రోడ్డు నిర్మాణం జరిగింది. ప్రభుత్వానికి సంబంధించిన పరిశోధన సంస్థలు ఏర్పాటయ్యాయి. జేఎన్‌టీయూ, ట్రిపుల్‌ఐటీ, గ్రామసచివాలయం, రైతుభరోసా కేంద్రం, హెల్త్‌క్లినిక్‌లు ఏర్పాటు చేశారు. రాణిగారి తోట ప్రదేశాన్ని నగరవనంగా అభివృద్ధి చేశారు. మార్కెట్ యార్డు నిర్మితమైంది.బస్టాండ్‌ను అధునాతనంగా నిర్మించారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చించి ఎక్కడ చూసినా అభివృద్ధి కనిపించేలా తీర్చిదిద్దుతోంది. పులివెందుల పట్టణంలో రూ.16.18కోట్ల వ్యయంతో సిటీ ఫారెస్ట్ (నగర వనం), రూ.39కోట్లతో గరండాల్ రివర్ ఫేజ్–1 పనులు పూర్తి చేశారు.



వైఎస్సార్ టెర్మినల్ ఆర్టీసీ బస్టాండు



పచ్చదనంలో ఆహ్లాదాన్ని పంచుతున్న నగరవనం